www.namasthetelangaana.com/districts/hyd/
మంగళవారం | 9 సెప్టెంబర్ | 2014 | పేజీలు 20
నమస్తే తెలంగాణ
హైదరాబాద్
గరిష్ఠం 24°C
కనిష్ఠం 20°C
facebook.com/nthyderabad

09-09-2014

# హిందీ భాషాభివృద్ధికి కృషి చేయాలి

## కేంద్ర భూ విజ్ఞాన, శాస్త్ర, సాంకేతిక శాఖల సలహాదారుడు ఓజా

దుండిగల్, సెప్టెంబర్ 8 (టీ మీడియా) : హిందీ భాషాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని కేంద్ర భూవిజ్ఞాన, శాస్త్ర, సాంకేతిక శాఖల సలహాదారుడు డా.డీడీ.ఓజా అన్నారు. హిందీ వారోత్సవాలను పురస్కరించుకొని నగర శివారు కుత్బుల్లాపూర్ మండలం ప్రగతీనగర్ సమీపంలోని భారత జాతీయ మహాసముద్ర సమాచార సేవా కేంద్రం (ఇన్‌కాయిస్)లో సోమవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఓజా మాట్లాడుతూ హిందీ భాషాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు రూపొందిస్తుందన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ హిందీ విభాగాధిపతి డా.రవిరంజన్ మాట్లాడుతూ ఉద్యోగులు రోజు వారి కార్యక్రమాలను అధికారిక భాష అయిన హిందీలో నిర్వహించడం ద్వారా ఆ భాషాభివృద్ధికి పాటుపడవచ్చన్నారు. అనంతరం ఇన్‌కాయిస్ ఉద్యోగులకు హిందీలో వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించారు.కార్యక్రమంలో డైరెక్టర్ ఎస్ఎస్‌సీ షెనాయ్, డిప్యూటీ సీఈఓ చారి, హిందీ కమిటీ సభ్యులు ఎస్.నాగేశ్వర్‌రావు, డా.సత్యప్రకాశ్, డా.సుప్రీత్, వెంకటశేషు, సెల్వా, అనీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఓజా